ప్రజాశక్తి
శుక్రవారం 4 జూలై 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

రైవాడ ఉసురుతీసే అదాని ప్రాజెక్టు వద్దు

◆ సిపిఎం ఆధ్వర్యాన రాస్తారోకో ◆ జిఒ 51 కాపీ దగ్ధం

దేవరాపల్లిలో రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - దేవరాపల్లి : రైవాడ జలాశయం ఉసురుతీసే అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం దేవరాపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. ప్రాజెక్టుకు అనుమతులిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒ 51 కాపీని తగులబెట్టారు. ప్రజలకు నష్టం చేసే అదానీ ప్రాజెక్టు వద్దే వద్దు అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బిటి.దొర, కర్రి సన్యాసినాయుడు, వేచలపు దొంగబాబు, జానా సన్నిబాబు, జె.ఈశ్వరరావు, జె.దేముడు. జె.పోతురాజు, గూట్లు దేముడు, బి.నాగేశ్వరరావు, రామకృష్ణ, టి.శంకర్, చినదేముడు పాల్గొన్నారు.

(ప్రధాన వార్త మెయిన్‌లో..)

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

దేవాదాయ భూముల పరిరక్షణకు చర్యలు

తాజా పరిస్థితులపై ఈ నెల 20లోగా నివేదికలివ్వండి
సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని దేవాదాయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న భూముల తాలూకా తాజా పరిస్థితులను తెలుపుతూ ఈ నెల 20వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని, సంక్లిష్ట పరిస్థితులకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా పరిధిలోని అంశాలను, ప్రత్యేకంగా జివిఎంసి పరిధిలోని సమస్యలను కలెక్టర్ అధ్యక్షతన సమావేశమైన కమిటీ ముందు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ నివేదించారు. టైటిల్ డీడ్ నమోదు, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, రీసర్వే నిర్వహించాల్సిన అంశాలను ప్రస్తావించారు. మ్యుటేషన్ల ప్రక్రియలో జాప్యాన్ని నివారించేందుకు, రెవన్యూ అధికారుల నుంచి సంపూర్ణ సహకారం అవసరమని కోరారు. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు సంబంధించి త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని, దేవాదాయ శాఖ నుంచి ప్రతినిధిని నియమించుకొని రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకునేలా మిగతా 2లో..

అంతర్రాష్ట బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : క్రికెట్ బెట్టింగ్ ద్వారా భారీ మోసాలకు పాల్పడుతున్న 15 మంది సభ్యుల ముఠాను బెంగళూరులో అరెస్టు చేసినట్టు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. విశాఖలోని మారికవలస ప్రాంతానికి చెందిన టి.రవిశంకర్ తాను రమ్మీ సైకిల్ మొబైల్ యాప్ ద్వారా రూ.3 వేలు నష్టపోయానని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాల ద్వారా బి.గణపతి అనే వ్యక్తి మిగతా 2లో..

కేసు వివరాలు వెల్లడిస్తున్న సిపి శంఖబ్రత బాగ్చి

కొనసాగుతున్న 'ఉక్కు' దీక్షలు

▶ వార్త 2లో..

అభివృద్ధి దిశగా అల్లూరి స్మారక పార్కు

▶ వార్త 7లో..

కల్తీ మద్యం తయారీ కేంద్రంపై దాడి

▶ వార్త మెయిన్‌లో..

డబుల్ డెక్కర్ బస్సులోని సౌకర్యాలను పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు కొనసాగిస్తాం

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్

వార్త మెయిన్‌లో..

కెజిహెచ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కెజిహెచ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. దివీస్ లేబొరేటరీ కంపెనీ సిఎస్ఆర్‌లో భాగంగా కింగ్ జార్జ్ హాస్పిటల్ ప్రాంగణంలో రూ.1.28 కోట్లతో ఏర్పాటు చేసిన ఎనిమిది ఆర్ఒ ప్లాంట్లలను, హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ, కాలేజీ డెవలప్మెంట్ సొసైటీ నిధులు రూ.45 లక్షలతో కెజిహెచ్ ఒపి గేట్ దగ్గర నిర్మించిన ముఖద్వారాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. రానున్న కాలంలో కెజిహెచ్‌లో మరిన్ని సదుపాయాలు సమకూరనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దీవిస్ కంపెనీ జనరల్ మేనేజర్ వైఎస్.కోటేశ్వరరావు, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎం.సంధ్యా దేవి, దక్షిణ టిడిపి ఇంచార్జ్, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, 30వ వార్డు కార్పొరేటర్ కె.అప్పలరత్నం పాల్గొన్నారు.

వయోజన విద్యపై దృష్టి

ప్రాథమిక అక్షర జ్ఞానమే లక్ష్యంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో సర్వే
రెండో దశ అక్షరాస్యతా కార్యక్రమాలను సన్నద్ధం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

15 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్యగల నిరక్షరాస్యులను లక్ష్యంగా చేసుకుని వారికి బేసిక్ లెర్నింగ్ (చదవడం, రాయడం, సంఖ్యాజ్ఞానం) కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్న దరిమిలా జిల్లాలోనూ ఆ దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆర్‌డిఎ సిసి, విఒఎల ద్వారా సర్వే ప్రారంభమైంది. స్వయం సహాయక సంఘాల్లో చదువులేనివారు విశాఖపట్నం జిల్లాలో 26164 మంది, అనకాపల్లి జిల్లాలో 24,975 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 27,594 మంది ఉన్నట్టు గుర్తించి రెండో దశ అక్షరాస్యతా కార్యక్రమాలను చేపట్టేందుకు వయోజన విద్య శాఖా సిద్ధమవుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో 15 లక్షలకుపైబడి నిరక్షరాస్యులు ఉంటారన్నది అంచనా. వారిపై ఇప్పుడు అధికార యంత్రాంగం దృష్టిపెట్టింది.

దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలంతా తమ తమ మాతృభాషలో చదవడం, రాయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ఉల్లాస్' (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథకాన్ని గతంలోనే ప్రారంభించింది. దీనికి తోడు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టులో 'అక్షరాంధ్ర' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఫంక్షనల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, లీగల్ లిటరసీని కూడా ఉల్లాస్‌కు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

వయోజన విద్యపై దృష్టి

కేంద్రం జోడించింది.

లెక్కలేం చెబుతున్నాయి?

ఉమ్మడి విశాఖ జిల్లాలోని లెక్కలను పరిశీలిస్తే గడచిన కొన్నాళ్లుగా 537 లిటరసీ కేంద్రాల్లో కృషి జరుగుతోంది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో 1190 కేంద్రాల్లోనూ, అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌లో 880 లిటరసీ కేంద్రాల్లోనూ అక్షరాస్యతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎస్.సుబ్రమణ్యవర్మ 'ప్రజాశక్తి'కి తెలిపారు. తొలి దశలో కేంద్ర పథకమైన ఉల్లాస్ 2024 అక్టోబర్ నుంచి 2025 మార్చి వరకూ పూర్తికాగా, రెండో దశకు జిల్లాలకు లక్ష్యాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకూ రెండో దశ అమల్లో ఉంటుందన్నారు. ఈ లెర్నింగ్ కోసం నిధుల విడుదలపై త్వరలో ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయనుందన్నారు.

అంతర్రాష్ట్ర బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

తాలూకా కెనరా బ్యాంక్ అకౌంట్‌లో ఆ డబ్బు జమ అయినట్టు గుర్తించారన్నారు. ఆ అకౌంట్‌ను తనిఖీ చేయగా ఒకే రోజు రూ.14 లక్షల అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్టు ఆధారాలు లభ్యమయ్యాయన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరిపిన సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అనుమానితుడైన జగదీశ్‌ను అదుపులోకి తీసుకున్నారన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు కెనరా బ్యాంక్, కోటక్ మహేంద్ర, బ్యాంక్ ఆఫ్ బరోడాలలో ప్రధాన నిందితులైన గబ్బర్, సాగర్ బర్మన్ ద్వారా ఈ బెట్టింగ్ లావాదేవీలు జరుగుతున్నాయని గుర్తించామన్నారు. గబ్బర్ నెంబర్ సిగ్నల్ ట్రాకింగ్ ద్వారా బెంగళూరులో ఉన్నట్టు తెలుసుకుని, అతనిచ్చిన వివరాల ఆధారంగా 17 మంది సభ్యులను గుర్తించి, 15 మందిని పట్టుకున్నామన్నారు. ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ముఠాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఒకరు, మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన వారు ఒకరు, చత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ చెందినవారు 11 మంది, బీహార్‌కు చెందినవారు ఇద్దరు, జార్ఖండ్‌కు చెందినవారు ఇద్దరు ఉన్నారని వెల్లడించారు. వారి వద్ద నుంచి 137 బ్యాంకు పాస్ పుస్తకాలు, 1020 బ్యాంక్ అకౌంట్లు, 21 బ్యాంకులకు చెందిన 132 ఎటిఎం కార్డులు, 33 చెక్‌బుక్‌లు 60 సెల్‌ఫోన్లు, 13 లాప్‌టాప్‌లు, ఒక మనీ కౌంటింగ్ మిషన్, మూడు వైఫై రూటర్లు, ఐదు వైర్‌లెస్ వెబ్ కెమెరాలు, రెండు లెడ్జెర్ బుక్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయని, కేసును మరింత లోతుగా విచారిస్తున్నామని పేర్కొన్నారు.

దేవాదాయ భూముల పరిరక్షణకు చర్యలు

చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

జివిఎంసి పరిధిలోని కొన్ని ఆలయాల సమీపంలో జరిగిన రోడ్డు విస్తరణ వల్ల కోల్పోయిన భూములకు జివిఎంసి నుంచి టిడిఆర్‌లు తీసుకునేందుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పూర్ణామార్కెట్ కూడలి నుంచి సత్యనారాయణ స్వామి ఆలయానికి చేరుకునే మార్గంలో కెజిహెచ్ వైపు రెండు ప్రయివేటు దుకాణాలు వెలిశాయని, వాటివల్ల రాకపోకలకు ఇబ్బందులు కలగటమే కాకుండా ఇటీవల ప్రమాదం కూడా చోటు చేసుకుందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చెప్పగా స్పందించిన కలెక్టర్ త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకోవాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. పూర్ణామార్కెట్ ప్రాంతంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం సమీపంలో పాడుబడిన భవనం ఉందని, అది భక్తులపై పడే ప్రమాదముందని ప్రస్తావించగా సంబంధిత భవన యజమానికి నోటీసులు ఇవ్వాలని, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖకు, ప్రయివేటు వ్యక్తులకు మధ్య భూములకు సంబంధించిన వివాదాలు ఉంటే రికార్డులను అనుసరించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దక్షిణ నియోజకవర్గ ప్రాంతంలో దేవాదాయ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు విషయం చర్చకు రాగా సంబంధిత నివేదికలను రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదించాలని భూ పరిపాలన విభాగం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భీమిలి లక్ష్మీనరసింహ స్వామి భూముల విషయంలో నెలకొన్న సందిగ్ధతపై విచారణ చేయాలని ఆలయ ధర్మకర్త విన్నవించగా రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్, విశాఖ, భీమిలి ఆర్‌డిఒలు శ్రీలేఖ, సంగీత్ మాథుర్, దేవాదాయ శాఖ ఎసి అన్నపూర్ణ, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సర్వే శాఖ ఎడి సూర్యారావు, పలువురు తహశీల్దార్లు, సర్వే, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలను అన్ని బ్యాంకులూ గౌరవించాలి

సదస్సులో పాల్గొన్న అధికారులు, సామాజిక కార్యకర్త రమాప్రభ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పొదుపు సొమ్ము నుంచి అంతర్గత అప్పులు నడుపుకునేందుకు డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల నుంచి అభ్యంతరాలు చెప్పరాదని, డ్వాక్రా మహిళలను అన్ని బ్యాంకులూ గౌరవించాలని సామాజిక కార్యకర్త కె.రమాప్రభ కోరారు. గురువారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 'పొదుపు సంఘాల గ్రూపులు - ఫైనాన్స్ సంస్థల అప్పులు'పై ఐద్వా ఆధ్వర్యాన సదస్సు జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన ఎస్‌బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, యుసిడి ఎపిడి జోన్ - 4 పద్మావతి, గ్రామీణ బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సామాజిక కార్యకర్త కె.రమాప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు డ్వాక్రా ఏర్పాటు చేసి సుమారు 30 సంవత్సరాలు దాటినప్పటికీ డ్వాక్రా మహిళల్లో ఆర్థికాభివృద్ధిలో పెద్ద మార్పు రాలేదన్నారు. రాష్ట్రంలో సుమారు కోటి మందికిపైగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నారన్నారు. వీరిలో ఎక్కువ మందికి అవగాహన లేదన్నారు. మహిళల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ అవగాహనా చైతన్యం రావాలన్నది డ్వాక్రా లక్ష్యమని, అయితే, ఆ ప్రాజెక్టు లక్ష్యం నేటికీ నెరవేరలేదని అన్నారు. డ్వాక్రాలో అవినీతి చొరబడటం బాధాకరమన్నారు. దీనిని అరికట్టాలంటే డ్వాక్రా మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు. స్త్రీ నిధి రుణాల నిర్వహణలో అనేక లోపాల వల్ల డ్వాక్రా మహిళలు ఆ పథకాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారన్నారు.

ఆ స్థానంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలను, ఇతర ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయిస్తున్నారన్నారు. దీంతో వారు చితికిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.వరలక్ష్మి, కె.మణి, కె.కుమారి, బి.భారతి, డి.కొండమ్మ, బొట్టా ఈశ్వరమ్మ, ఆర్.విమల, బి.మమత, కల్యాణి, జి.లక్ష్మి, కె.సంతోషం పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ఉక్కు' దీక్షలు

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1603వ రోజుకు చేరుకున్నాయి. జోరువానలోనూ ఈ దీక్షలు కొనసాగడం కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనం.. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు శ్రీనివాస్, కూండ్ర అప్పారావు మాట్లాడారు. ప్లాంట్‌లో ఉత్పత్తికి సరిపడా ముడి సరుకును అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లాంట్ కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నా మోడీ సర్కారుకు పట్టకపోవడం శోచనీయమన్నారు. రానున్న కాలంలో ఈ పోరాటం ఉధృతం కానుందని తెలిపారు. కార్మికుల సహనాన్ని పరీక్షించడం ఎంతమాత్రమూ తగదన్నారు. విశాఖ అభివృద్ధిలో స్టీల్‌ప్లాంట్ కీలకపాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేశారు.

విశాఖ కలెక్టరేట్ : తాము అధికారంలోకి వస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా చూస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు డిమాండ్ చేశారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 1586వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు జగదాంబ జోన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీని రక్షించుకోవడానికి ప్రజలందరూ కంకణం కట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జోన్ అధ్యక్షులు కె.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, కె.నర్సింగరావు, ఉరుకూటి రాజు, ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మాజీ ఎంపీ ఎంవివిఎస్.మూర్తి జయంతి సందర్భంగా 33వ వార్డు అల్లిపురంలో గురువారం విల్లూరి చిన్నతల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, షాప్నర్లు, స్కేళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్, టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుని ఎంతో మంది ఐఎఎస్, ఐపిఎస్‌లుగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి, కోశాధికారి విల్లూరి తిరుమలదేవి, స్కూల్ ప్రిన్సిపాల్స్ ఎం.ఆనంద్, ఎ.కనకరాజు పాల్గొన్నారు.

స్మార్ట్ సర్వైలెన్స్‌కు శక్తినిచ్చే డబ్ల్యుడి పర్పుల్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దేశంలో అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ సిటీ నిఘా వ్యవస్థలో వెస్టర్న్ డిజిటల్ పర్పుల్, పర్పుల్ ప్రో డ్రైవ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని వెస్టర్న్ డిజిటల్ ఎంఇఎ ఇండియా సేల్స్ డైరెక్టర్ ఓవైస్ మహమ్మద్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇవి 24/7 వీడియో రికార్డింగ్, రియల్ టైమ్ అనలిటిక్స్, దీర్ఘకాలిక డేటా నిల్వకు సహాయపడుతున్నాయన్నారు.

In the Honourable Court of the V Additional District Judge at Vizianagaram
MOP 299/2024

Between :
Arisetti Prameela Kumari ...Petitioner
And :
Chukka Tirupathi Rao and 2 Others ....Respondents

To
Respondent No.2 address
Sri Sandeep Bedi, S/o Shri surjit Singh Bedi, Hindu, aged 58 years, Owner of the Lorry B.No.AP 31TH 8141, R/at Plot No.40, Ratnagiri Apartments, Madhurawada, Chandrampalem, Visakhapatnam Urban.

Hg Date : 17-07-2025

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ నెంబరు-2 నోటీసు తీసుకోనకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టువారు సదరు రెస్పాండెంట్ నెంబరు-2కి ఈ పేపరు ప్రకటన ద్వారా **తేది 17-07-2025న హాజరు నిమిత్తము ఉదయం గం॥ 10-30ని॥**లకు ఖుద్దునగాని, వకీలు గారు ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరు అయి ఏమైన ఆక్షేపణలు యున్న యెడల తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా రెస్పాండెంట్ నెంబరు-2కి తెలియజేయడమైనది.

"By Court Order"
Sri Ponnada Sankara Rao
Advocate, Gajapathinagaram,
Cell: 9866819068

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 420/2023

Between:
Sri Nandula Subba Lakshmi ...Plaintiff
And:
Smt. Rangavajhula Krishna Kumarika & 7 others ... Defendants

SUMMONS

To,
D-5: Rangavajhula Krishna Purnima, W/o. V. Sandeep, D/o. late R. Venkateswara Rao, R/at Apt-207, Building-7, 2783 Character Square Drive, also at D.No.1-50-6, HIG-7, Sector-1, M.V.P. Colony, Visakhapatnam-17.
D-6: Sri Rangavajhula Kamal Saran, S/o.late R. Venkateswara Rao, Dave Mckinney Avenue Apts 2516, Charlotte NC, U.S.A. 28213 also at D.No.1-50-6, HIG-7, Sector-1, M.V.P. Colony, Visakhapatnam-17.
D-7: Sri Rama Rao, S/o. Not Known, Tenant of Upstairs Front side Portion, D.No.1-50-6, HIG-7, Sector-1, M.V.P. Colony, Visakhapatnam-17.
D-8: Sri Sai Kumar, S/o. Not Known, Tenant of Upstairs Front side Portion, D.No.1-50-6, HIG-7, Sector-1, M.V.P. Colony, Visakhapatnam-17.

Whereas the above named plaintiff has filed the above suit against you for Partition and other reliefs. The same stands posted to **28-07-2025 at 10:30 A.M.** for your appearance, on that day you are personally or through an Advocate shall attend before the Hon'ble Court at **10:30 A.M.,** failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

C.S. SEKHAR, C. SYAMALA, & B.A. SRIDHAR, Advocates
Visakhapatnam. Cell: 99481 16888.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.No. 597/2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank)
Akkayyapalem Branch, Visakhapatnam,
Rep. by its Sr. Manager ...Plaintiff
And:
Sri Battula Sanjeeva Rao ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Battula Sanjeeva Rao, S/o. late B. Appa Rao Naidu, Hindu, aged 59 years, R/at D.No.44-38-11, Srinivasa Nagar, Visakahapatnam-530016.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **23-07-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-07-2025** at **10:30 A.M.,** in the above mentioned Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

By Order of the Hon'ble Court)
SOMANCHI JAGANNADHAM,
Advocate
Visakhapatnam. **Cell: 9246658575**

SUIT SUMMON
IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT YELAMANCHILI
O.S.94 / 2018

Between:
Smt. Moluru Varalakshmi . . . Plaintiff
And:
Smt. Yedla Pydithalli @ Ammajamma and Others . . . Defendants
To,
Defendant No.9
9) Yedla Sai Kumar @ Jayanth
S/o. Rama Rao, FlatNo. 203, Simhadri Residency, Near Sujatha Hospital, Drivers Colony, Old Gajuwaka, Visakhapatnam.

సదరు నెంబరులో దావా పరిహారం అనగా దావా షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పంపకం నిమిత్తం మరియు Future Profits వగైరాలు నిమిత్తం రాబట్టుగోరి వాది మీపైని పై కోర్టులో దావాదాఖలు చేసియున్నారు. అందు విషయమై మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని వాయిదా అయిన **తే:21-07-2025దీన పగలు 10-30 గంటలకు** పై తెలిపిన కోర్టులో మీ ప్రతివాదమునకు ఆధారముగా యుండే దస్తావేజులన్నింటినీ మీ యొక్క స్టేటుమెంటుతో సహా వాయిదా రోజు హాజరుపర్చుటకు మీకు ఉత్తరువు చేయడమైనది. పైన చెప్పబడిన వాయిదా నాడు మీరు హాజరుకాకుండా తప్పిన యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించడ మగునని మీకు యిందుమూలంగా తెలియ జేయడమైనది.

వాది తరపు న్యాయవాది
A.PRABHAKAR REDDY
S.APPA RAO
Advocates, Flat No. 002, Abhimanyu Apartments, East Point Colony,
Visakhapatnam-530 016
Cell: 9949435399, 9949425399

IN THE HON'BLE COURT OF PRINCIPAL DISTRICT JUDGE VISAKHAPATNAM
GWOP 6 / 2025

Between:
Arisankala Kondababu . . . Petitioner
And:
Nil .... Respondent

GENERAL NOTICE

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా విశాఖపట్నం శ్రీ ప్రధాన జిల్లా కోర్టులో గార్డియన్ ఓ.పి. 6/2025ని పిటిషనర్ అయిన అరిశంకల కొండబాబు తన మనవలైన మైనర్లు అనగా (1) అరిశంకల మోహన్ చైతన్య, తండ్రి లేటు మహాలక్ష్మినాయుడు (2) అరిశంకల కిరణ్, తండ్రి లేటు మహాలక్ష్మి నాయుడు, R/o. దిబ్బలపాలెం విలేజ్ చీడికాడ మండలం అనకాపల్లి విశాఖపట్నం మైనర్లు మరియు వారి ఆస్థిలకు గార్డియన్‌గా నియమించవలసినదిగా పిటిషనర్లు శ్రీ వారి కోర్టులో గార్డియన్ ఒ.పి. దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నా పై శ్రీకోర్టులో **తే:21-07-2025 ఉదయం గం. 10-30లకు** స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు దస్తావేజులుతో సహదాఖలు చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది లేనియెడల శ్రీకోర్టు వారు విచారణ చేసి తగు ఉత్తర్వులు జారీ చేయగలరని గ్రహించవలసినదిగా కోరడమైనది.

L.S.NAIDU
Advocate for Petitioner
Cell : 9440662442
Visakhapatnam
Dt. 3-7-2025

రోడ్డుపై మురుగునీరు

•ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
•విద్యాసంస్థల నిర్లక్ష్యమే కారణమా?

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి - పెద్దిపాలెం సర్వీస్ రోడ్డులో మురుగునీరు పొంగిపొర్లుతోంది. నారాయణ జూనియర్ కళాశాల, రవీంద్ర భారతి గ్లోబల్ పాఠశాలల నుంచి వస్తున్న మురుగునీరు తగిన కాలువలు లేకపోవడంతో నేరుగా రోడ్డుపైకి చేరుతోంది. దీనివల్ల ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ రహదారిలో ప్రయాణించాల్సి వస్తోంది. రోడ్డుపై నీరు చెరువును తలపించే విధంగా నిలిచిపోవడంతో అలా వెళ్లేందుకు ప్రజలు భయపడుతునానరు. విద్యాసంస్థల వద్ద మురుగు నీరు విడుదలయ్యే స్థలాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, పంచాయతీ కాలువల్లోకి నేరుగా విడిచిపెట్టడం వల్ల కాలువలు పొంగి పొర్లుతున్నాయి. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్‌మూర్తి స్పందిస్తూ 'నారాయణ కళాశాల, రవీంద్ర భారతి పాఠశాలల యాజమాన్యాలకు పలు మార్లు సమస్యను తెలియజేశామని, నారాయణ కళాశాలకు పంచాయతీ నుంచి కల్వర్టు ఏర్పాటుకు నో అబ్జెక్షన్ లెటర్ కూడా ఇచ్చామని తెలిపారు. రవీంద్ర భారతి యాజమాన్యం నుండి స్పందన లేకపోవడంతో మురుగునీరు పోవడానికి శాశ్వత చర్యలు చేపట్టలేకపోతున్నామని తెలిపారు.

రోడ్డుపై చేరిన మురుగు నీరు

ప్రస్తుతం తాత్కాలికంగా విద్యాసంస్థలు మోటార్లు ఏర్పాటు చేసి వాహనాల ద్వారా మురుగునీరు తరలిస్తున్నాయి. అయితే ఇది సుదీర్ఘ కాల పరిష్కారం కాదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు కూడా రోడ్డుపైనే నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

వెల్లంకి - పెద్దిపాలెం సర్వీస్ రోడ్డులోని ఈ సమస్యపై సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

9న జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాల క్లస్టర్ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పొగాకు, మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ అంశంపై పెయింటింగ్, లింగ సమానత్వం, గౌరవం అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాస రచన పోటీలు తెలుగు, ఇంగ్లీష్‌లో రాయవచ్చని వివరించారు. పోటీల్లో పాల్గొనే వారు అవసరమైన సామగ్రిని వెంట తీసుకుని రావాలని పేర్కొన్నారు. వ్యక్తి గత ప్రథమ బహుమతి కింద రూ.1250, ద్వితీయ బహుమతి కింద రూ.1000, తృతీయ బహుమతి కింద రూ.750 అందజేస్తామని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఒక విద్యార్థి మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు బి.సునీత (9704719772), ఎస్‌కె అల్లాఉద్దీన్ (9885941559)ను సంప్రదించాలని సూచించారు.

పాండ్రంగిలో నేడు అల్లూరి జయంతి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పాండ్రంగిలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని శుక్రవారం నిర్వహించుటకు అధికారులు సిద్ధం చేశారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ హాజరుకానున్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరు జెడ్పీ హైస్కూల్‌లో గత కొంత కాలంగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు టిఎస్‌వి.ప్రసాదరావు, వి.శ్రీనివాస్, కె.ప్రభావతి, కృష్ణవేణి, సునీత, విజయకుమారి, చంద్రశేఖర్, అప్పలనాయుడులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు పాఠశాలకు బీరువాను కొనుగోలు చేసి అందించారు. పాఠశాల హెచ్‌ఎం డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్రకారాగారంలో డి అడిక్షన్ కేంద్రం ప్రారంభం

డి అడిక్షన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎపి రాష్ట్ర కారాగారం సంస్కరణ సేవల ప్రధానాధికారి అంజనీకుమార్

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలోని ఆసుపత్రి బ్లాక్‌లో ఖైదీల కోసం డి అడిక్షన్ కేంద్రాన్ని గురువారం కోస్తాంధ్ర రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజనర్స్ ఎంఆర్.రవి కిరణ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కారాగారం, సంస్కరణ సేవల ప్రధానాధికారి అంజనీ కుమార్ ప్రారంభించారు. అంతక ముందు ఆయన జైలు అధికారులతో కలిసి కారాగారంలో ఉన్న అన్ని బ్లాకులను, జైలు పరిసరాలను పరిశీలించారు. జైలు పరిసరాలను, పచ్చదనాన్ని చూసి అధికారులను ప్రశంసించారు. ఖైదీలను స్వయంగా కలుసుకొని వారి యోగక్షేమాలను, ఎదుర్కొంటున్న సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులంతా నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించాలని సూచించారు. ఖైదీల నైపుణ్యాభివృద్ధి, పునరావాసంపై ఎక్కువ దృష్టి సారించాలని, కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు. కారాగార ఉత్పత్తుల విక్రయాలను మెరుగుపరచే దిశగా పలు సూచనలు చేశారు. మత్తుపదార్థాలకు బానిసైన ఖైదీలకు పునరావసం కల్పించడంలో, నెగిటివ్ ప్రభావాల నుంచి దూరంగా ఉంచడంలో, మళ్లీ మత్తుకు లోనయ్యే అవకాశాలను తగ్గించడంలో డి అడిక్షన్ కేంద్రం సహాయపడుతుందన్నారు. ఈ అవకాశం ఖైదీల పునరావసంలో ఒక కీలక అడుగు అని భావించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, సూర్యప్రకాష్, జైలు అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేటు నుంచి ప్రభుత్వ పాఠశాల వైపు అడుగులు

ప్రజాశక్తి-ఆనందపురం : పద్మనాభంలోని ఒక ప్రయివేటు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఆనందపురం మండలం కుసులవాడ పంచాయితీ రేగానగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేరారు. పోస్టల్ శాఖలో ఉద్యోగిగా సేవలందిస్తున్న పేకేటి రమణ తన ఇద్దరు కుమార్తెలు పేకేటి ప్రజ్ఞ, నాగశిరీషలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేయడం ద్వారా వారికి నాణ్యమైన విద్యతో పాటు మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందన్న నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ (చేరిక మేళా)లో భాగంగా గ్రామాల్లో తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలవడం, వారికి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల వచ్చే సౌకర్యాలను వివరించడం వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్

పాఠశాలలో చేరిన పిల్లలతో హెచ్‌ఎం అంబేద్కర్

విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, అర్హతలతో కూడిన ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డిఇఒ

ప్రజాశక్తి-మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటాన్ని గుర్తించారు. ఉపాధ్యాయులు సకాలంలో లీప్ అప్ ద్వారా హాజరు నమోదు చేయాలని, విద్యార్థుల హాజరు కూడా సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. ఒకేసారి ఎక్కువ మందికి సెలవులు మంజూరు చేయకూడదని, ఇంటింటికీ తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, మూడు రోజులు దాటి సెలవులో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి కారణాలు తెలుసుకోవాలని, పాఠశాల తెరిచిన నుండి ఇప్పటివరకు రాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయునికీ 36 పీరియడ్లు వచ్చేటట్లు టైం టేబుల్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, జి.శ్రీనివాసరావు, లక్ష్మీ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అగ్ని ప్రమాదంలో 4 పశువులు మృతి

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి రెండు పాకలు దగ్ధమై నాలుగు పశువులు మృతిచెందాయి. గ్రామానికి చెందిన కనకల బంగారు నాయుడు, కనకల పైడినాయుడు పశువుల పాకలు రామకోటి ఆశ్రమం వద్ద ఉన్నాయి. వీరిద్దరూ 9 పశువులను ఆ పాకల్లో బుధవారం సాయంత్రం కట్టేసి వర్షం పడుతుండడంతో ఇళ్లకు వెళ్లిపోయారు. రాత్రి పూట పాకల్లో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు పాకలోనే బాగా విస్తరించాయి. దీంతో నాలుగు పశువులు మృతి చెందాయి. ఈ రైతులు పాడిపోషణ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

మందుబాబులకు రూ.3 లక్షల జరిమానా

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 30 మందిని భీమిలి 15వ అదనపు మెట్రోపాలిటీ కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ పి.స్వాతి భవానీ ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.3 లక్షలు జరిమానా విధించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం, ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడిపించడం వల్ల ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున, ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు పేర్కొన్నారు.

లారీ డ్రైవర్‌కు ఏడాది జైలు

ప్రజాశక్తి- లీగల్ : అజాగ్రత్తగా లారీని రివర్స్ డ్రైవింగ్ చేయడం వల్ల తోటి వాహన చోదకుడు మరణానికి కారణమయ్యారనే నేరం రుజువైనందున డ్రైవర్ పల్ల అప్పలరాజుకు ఏడాది జైలు శిక్ష, రూ.6 వేలు జరిమానా విధిస్తూ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం.ప్రభాకర్‌కుమార్ గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో రెండు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ కథనం ప్రకారం.. 2022 డిసెంబర్ 21వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో పోర్టు ఏరియాలోని లక్ష్మీ కాటా వద్ద మృతుడు జనార్ధన్ తన లారీ లోడును తార్పాలిన్‌తో కప్పుతూ ఉన్న సమయంలో డ్రైవర్ అప్పలరాజు కార్గో లోడ్ లారీని హారన్ కొట్టకుండా, ఎటువంటి సంకేతం ఇవ్వకుండా రివర్స్ చేయడం వల్ల సహ లారీ డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. మృతుడి సోదరుడు రాకేష్ కుమార్ సాహ్ హార్బర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో హెడ్ కానిస్టేబుల్ బి.సత్యశ్రీనివాస్ దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. నేరం నిరూపితం కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు. మృతుని ఆశ్రితులకు 357 ఎ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

ఎమ్‌వివిఎస్.మూర్తికి గీతం నివాళి

ప్రజాశక్తి -మధురవాడ : గీతం విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, పార్లమెంట్ మాజీ సభ్యుడు కీర్తిశేషులు డాక్టర్ ఎమ్‌వివిఎస్.మూర్తి 87వ జయంతిని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎమ్‌వివిఎస్.మూర్తి విగ్రహం, స్మృతివనం వద్ద విశాఖ ఎంపీ, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం సలహదారు ప్రొఫెసర్ జి.సూర్యనారాయణ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ, డాక్టర్ ఎమ్‌వివిఎస్.మూర్తి గీతం విద్యాసంస్థను ఉన్నత సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దారన్నారు. విశాఖ, హైదరాబాద్, బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఉన్నత విద్య అభ్యసించిన వేలాది మంది దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని చెప్పారు. ఎంవివిఎస్. మూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

విశాఖ కలెక్టరేట్ : టిడిపి మాజీ ఎంపీ ఎంవివిఎస్.మూర్తి జయంతి సందర్భంగా గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు, భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, పైలా ముత్యాల నాయుడు, వానపల్లి గాయత్రి ఫణి కుమారి, గణగళ్ళ సత్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎంపీ శ్రీభరత్

ఆతిథ్య రంగంలో ఎక్కువ ఉపాధి

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎక్కువ మందికి ఉపాధిని చూపిస్తూ, ఏటా వృద్ధి నమోదు చేస్తున్న రంగాల్లో ఆతిథ్య రంగం చాలా ముఖ్యమైందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ద్వారకానగర్‌లోని సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్‌మెంట్ కాలేజీని సంబంధిత యాజమాన్యం విజ్ఞప్తి మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ గురువారం సందర్శించారు. అనంతరం అక్కడి విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి దుర్గేష్ సమాధానాలు చెప్పారు. గతేడాది విజయవాడలో వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్ విద్యార్థులతో జరిగిన కాఫీ అండ్ కన్వర్జేషన్ కార్యక్రమంలో అతిథ్య రంగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు స్పష్టం చేశానని గుర్తుచేశారు. అతిథ్య రంగం రోజురోజుకు విస్తరిస్తోందన్నారు. ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న పర్యాటక, అతిథ్య రంగాల్లో విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. బాగా చదివి అత్యుత్తమంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతోందని, హోటళ్ళు, రెస్టారెంట్లు, రిసార్ట్ ఇతరత్రా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం పర్యాటకం మీద దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి పెరిగిన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ఎంతైనా అవసరముందని పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా, ఈ రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించే జాతీయ పర్యాటక యూనివర్శిటీని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని కేంద్రానికి విన్నవించామన్నారు. చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం, విభిన్న పర్యాటక ప్రాంతాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ జాతీయ పర్యాటక యూనివర్శిటీకి అనుకూలంగా ఉంటుందని, ఈ అంశాన్ని పరిశీలనలో ఉంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ సిఎండి శ్రీకాంత్ జాస్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి, కళాశాల ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు, విద్యార్థులతో మంత్రి కందుల దుర్గేష్



రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలు, బిఎన్ఆర్ ట్రస్టు ప్రతినిధులు

35 మంది రక్తదానం

ప్రజాశక్తి- మాధవధార : బొట్టా నరసింగరావు ఫౌండేషన్, రోటరీ క్లబ్ సంయుక్తంగా కంచరపాలెంలోని బొట్టా నరసింగరావు భవనంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రోటరీ క్లబ్ అధ్యక్షులు పి.వి.రఘుపతి మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల మనిషి ప్రాణాలను రక్షించవచ్చన్నారు. బొట్టా నరసింగరావు ఫౌండేషన్ నిర్వాహకులు బి.బుజ్జి, అప్పలరాజు మాట్లాడుతూ, రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. బిఎన్ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అనేకమందికి రక్తాన్ని ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడమని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బిఎన్ఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కంప్యూటర్స్, టైలరింగ్ కోర్సులను పూర్తిచేసిన 100 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నిర్వాహకులు పిఎన్‌వి.విద్యాసాగర్, లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ సుమన, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు తిమ్మయ్య గాంధీ, సోమశేఖర్, జగన్, వివిఆర్‌కె.ప్రసాద్, రమణ, బిఎన్ఆర్ ఫౌండేషన్ ట్రస్టీ ఈశ్వరమ్మ, ఎం.సుజాత, లక్ష్మీకాంతం, వెంకటరావు, సోమేశ్వరరావు, పి.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

త్రైమాసికంలో 9804 కంటి శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి- వేపగుంట : 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో 9,804 కంటి శస్త్రచికిత్సలు చేసినట్లు ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ పిఆర్‌కె.బంగార్రాజు తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ త్రైమాసికంగా 53,587 అవుట్ పేషెంట్లకు కంటి పరీక్షలు, గ్రామాలలో 164 ఉచిత కంటి శిబిరాలను నిర్వహించి 10,442 రోగులను స్క్రీన్ చేశామని తెలిపారు. 3,932 కంటి శస్త్రచికిత్సలను రోగులకు పూర్తిగా ఉచితంగా చేసినట్లు వివరించారు. మేనేజింగ్ ట్రస్టీ కృష్ణకుమార్ ఆత్మకూరి, అడ్మినిస్ట్రేషన్, ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ మాట్లాడుతూ, 1997లో స్థాపించబడిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నేటివరకు 4,84,879 కంటి శస్త్రచికిత్సలు, 28,15,664 మంది అవుట్ పేషెంట్లు స్క్రీనింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ త్రైమాసికంలో గ్లోకోమా, రెటీనా ప్రత్యేక సేవలు ఎక్కువగా అందించినట్లు వివరించారు. మద్దిలపాలెం, మధురవాడ, శ్రీకాకుళం, గాజువాకలోని శాఖలతో పాటు ప్రధాన ఆసుపత్రి సమిష్టిగా ఈ రికార్డు సాధించిందని తెలిపారు.

5న 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ'

ప్రజాశక్తి-సీతమ్మధార : చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుచేస్తూ 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ' పేరుతో కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీన వెంకోజీపాలెంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయి నుంచి వార్డు, గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, కార్పొరేటర్లు బాణాల శ్రీనివాస్, అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, భర్కత్ అలీ, శశి కళ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు పేడాడ రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు

రజక వృత్తిదారులకు దోబీఘాట్లు నిర్మించాలి

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రజకులు

ప్రజాశక్తి -మాధవధార : రజక వృత్తిదారులకు దోబీఘాట్లు నిర్మించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు డిమాండ్‌చేశారు. కంచరపాలెంలోని సిఐటియు ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం సమావేశం ఎం.రమణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఈశ్వరరావు మాట్లాడుతూ, విశాఖ జిల్లాలో 50వేల మంది రజక వృత్తిదారులు ఉన్నారని తెలిపారు. రజకులకు పక్కా ఇళ్లు, వృత్తి స్థలాలు, దోబీఘాట్లు, వృత్తి పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రజకులు అపార్ట్‌మెంట్స్ వద్ద వాచ్‌మ్యాన్ గాను, ఇంటి పని వారు గాను పనులు చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. పట్టణాలలో ఇంటి అద్దెలు చెల్లించలేక, వృత్తి చేయుటకు స్థలాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. కంచరపాలెం, ఆర్‌పి.పేట, సీతమ్మపేట, దానబోయినపాలెం ప్రాంతాల రజకులకు దోబీఘాట్లు నిర్మించాలని, దోబీఘాట్ల ఖాళీ స్థలాల్లో పక్కా ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. గత ఎన్నికల ముందు చంద్రబాబు రజకులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన రజకులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని, రజక వృత్తికి దోబీఘాట్లు నిర్మించాలని, వృత్తి చెరువులపై రజకులకు హక్కు కల్పించాలని, రజకుల లాండ్రీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, రజక యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం రజకుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈశ్వరరావు, ఎం.అప్పారావు, ఆర్.పోలయ్య, కె.లక్ష్మి, కె.కొండమ్మ, జె.లక్ష్మి, డి.కన్నయ్య, వి.భాను, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నప్రసాదానికి విరాళం

ప్రజాశక్తి- వేపగుంట : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య అన్నప్రసాదానికి వేపగుంట పైడిమాంబ కాలనీకి చెందిన వీర వెంకటశ్వేత, కార్తీక్ అమర్‌నాథ్, శ్రీధృతి, రామమోహన్, సరస్వతి కుటుంబ సభ్యులు రూ.ఒక లక్ష విరాళాన్ని పిఆర్‌ఓ ఆఫీసుకు అందించారు. వీరికి ప్రొటోకాల్ పర్యవేక్షణాధికారి సివివి.పద్మనాభరాజు అన్న ప్రసాద బాండును అందజేశారు. తదుపరి దాతకు దర్శనం అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాన్ని ఆలయ పర్యవేక్షణాధికారి అందించారు. దాతలను ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు అభినందించారు


చిన్నారావును సన్మానిస్తున్న గణేష్,రాజు

వైసిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-ములగాడ : వైసిపి బలోపేతానికి కృషిచేస్తామని 62, 63 వార్డులకు పార్టీఅధ్యక్షులుగా నియమితులైన భీశెట్టి గణేష్, ఎలగాడ రాజు తెలిపారు. అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర సెక్రటరీ మాటూరి చిన్నారావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. చిన్నారావును సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. వైసిపి బలోపేతానికి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ తరపున కృషి చేయడానికి సలహాలు, సూచనలు, సహకారం అందించాలని కోరారు. వార్డు ప్రజలందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి చిన్నారావు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-వేపగుంట : తమకు న్యాయం చేయాలని కోరుతూ వేపగుంటలోని వుడా వివాదాస్పద భూముల్లో స్థానిక రైతులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుమారు 50 సంవత్సరాలుగా ఈ భూ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. తమ స్థలంలో మొక్కలు వేస్తే వుడా సిబ్బంది వచ్చి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడో తమ తాతలకు, వుడాకు ఏదో అగ్రిమెంట్ జరిగిందని చెబుతున్నారని తెలిపారు. కానీ తమకు ఎటువంటి నష్టపరిహారం అందలేదని వివరించారు. ఈ సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నా ఈ ప్రాంతం మాత్రం అలాగే ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

నిరసన తెలుపుతున్న రైతులు

ఘనంగా సహకార దినోత్సవం

ప్రజాశక్తి- యంత్రాంగం

103వ అంతర్జాతీయ సహకార దినోత్సవాలను పలుచోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు.

ఆనందపురం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యాన ఆనందపురం గ్రామంలో సహకార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాలు ఉత్పత్తి చేసిన వివిధ వస్తువుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో పిఏసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ ఆర్.శ్రీనివాసరావు, కో-ఆపరేటివ్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, జగదీశ్వర్, సిఇఒ ఎస్.నారాయణరావు, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని పాండ్రంగిలో సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాండ్రంగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సిఇఒ తాటిపూడి సన్యాసిరావు ఆధ్వర్యాన చేపట్టిన కార్యక్రమంలో భీమిలి సబ్ డివిజన్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ డి.రమణమ్మ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్.శ్రీరామమూర్తి, మహంతి అప్పలరమణ, పల్లి మహేష్, పిన్నింటి రమణ పాల్గొన్నారు.

ఆనందపురంలో మొక్కలు నాటుతున్న సహకార ఉద్యోగులు

ఎస్‌హెచ్‌జిల బలోపేతమే లక్ష్యం

కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

స్వయం సహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జి) బలోపేతం చేయడం, గ్రామీణ పేదలకు ఆర్థిక సేవలను మెరుగుపరచి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం గ్రామీణాభివృద్ధి సంస్థ సూక్ష్మ రుణాల ప్రణాళిక అమలుపై జిల్లా స్థాయి సహకార బృందంతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లో కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పది రోజుల్లో గ్రౌండింగ్ పని పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ధ్రువీకరణ కోసం గ్రామ స్థాయి సమావేశాలలో పాల్గొనడానికి లైన్ విభాగాలు తమ క్షేత్రస్థాయి కార్యకర్తలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు డిజిటలైజేషన్‌లో భాగంగా సభ్యులకు బయోమెట్రిక్ ప్రమాణీకరణ ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని చెప్పారు. దీని ద్వారా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి లబ్ధిదారులకు సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్థిక చేరిక, సూక్ష్మ సంస్థలకు మద్దతు ద్వారా స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడం ఈ ప్రణాళిక లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్‌హెచ్‌జి సభ్యులకు నిర్వహించిన గ్రామస్థాయి సమావేశాలకు గ్రామ సంస్థ సహాయకుడు, కమ్యూనిటీ కోఆర్డినేటర్‌తో పాటు వ్యవసాయ సహాయకులు, పశువైద్య సహాయకులు, మత్స్యకార సహాయకులు, రైతు సాధికార సంస్థ నుండి కార్యనిర్వాహకులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. సంబంధిత రంగాల లబ్ధిదారుల సంఖ్యను బట్టి, వేర్వేరు సమయాల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వారు ఎంచుకున్న జీవనోపాధి ఎంపికల గురించి చర్చించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శచీదేవి, వ్యవసాయం, ఉద్యానవన, పట్టుపురుగుల పెంపకం, పశుసంవర్ధకం, మత్స్య సంపద, పరిశ్రమలు శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజరు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, వివిధ శాఖల అధికారులు



ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-చోడవరం : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ గత మార్చి నుండి ఇంతవరకు బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని, దానివల్ల మధ్యాహ్నం భోజన కార్మికులు అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో పాటు, మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బుచ్చిరాజమ్మ, బి చింతల్లి, లక్ష్మీ, దేవి, వరలక్ష్మి, పరదేశమ్మ, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మొగలిపురం పంచాయతీలో ఎంపిడివో పి.పద్మజ ఆధ్వర్యంలో గురువారం తడి- పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తడి, పొడి చెత్త విడివిడిగా కేటాయించి పారిశుధ్య నిర్వహణ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందజేయాలని కోరారు. అనంతరం ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ వద్ద వర్మీ కంపోస్ట్‌ను పరిశీలించి వాటి వినియోగంపై వివరించారు. వాటర్ ట్యాంక్ శానిటేషన్ నిర్వహణ గూర్చి అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో నీటి వినియోగం, తడి- పొడి చెత్తను వేరు చేయడం, బహిరంగ మలవిసర్జన, వీధి కాలువల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి చైతన్య, పంచాయతీ సెక్రెటరీ రజిని, గ్రామ పెద్దలు తమరాన బంగారు నాయుడు, అంగటి నానాజీ, తమరాన సత్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం-1, 2 సెక్షన్ల పరిధిలోని 33/11కెవీ సబ్బవరం, అంతకాపల్లి సబ్ స్టేషన్లలో ఈ నెల 4న శుక్రవారం పిఎంఐ కారణంగా ఫీడర్ ఎల్‌సీ ఇవ్వడం కారణంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా సబ్బవరం, తవ్వవానిపాలెం, అమృతపురం, గొల్లలపాలెం, పైడివాడ, పెద్ద గొల్లలపాలెం, ఆసకపల్లి, ఇరువాడ, గొట్టివాడ, అరిపాక, అంతకాపల్లి, గుల్లేపల్లి, మొగలిపురం, మల్లునాయుడుపాలెం, అయ్యన్నపాలెం, బాగారమ్మపాలెం, నాయనమ్మ పాలెం, ఎల్లప్పి, వంగలి, గాలిభీమవరం, అద్దూరు పంచాయతీ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన శాప్ డైరెక్టర్

ప్రజాశక్తి-సబ్బవరం : ఏపి స్పోర్ట్స్ అథారిటీ (శాప్) డైరెక్టర్‌గా నూతనంగా ఎంపికైన పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు) గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్ మొక్క అందజేస్తున్న శాప్ డైరెక్టర్ బుచ్చిరాజు

నగదు బహుమతులు అందిస్తున్న దృశ్యం

టెన్త్‌లో ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-కశింకోట : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక బాలికల హైస్కూల్ వద్ద పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు గురువారం అందజేశారు. ప్రతిభ కనబర్చిన ఎం.గౌరీకి రూ.5 వేలు, బి.దీపకకు రూ.3 వేలు, ఆర్.సాయి సాహిత్యకు రూ.3 వేలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్.స్వర్ణ కుమారి, వేగి పవన్, పెదపాటి కళ్యాణి, బొడ్డేడ బాలాజీ, దాసరి బాబు, బొబ్బిలి పవన్, మాజీ ఎంపిటిసి దాడి కృష్ణ, గుళ్లిపల్లి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని తురకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా గురువారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీవీ రమణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం జంక్షన్‌లో రహదారి విస్తరణ, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను గురువారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

టిడిపి విశాఖ తూర్పు నియోజకవర్గ పరిశీలకునిగా రాజాన

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్‌ను టిడిపి విశాఖ తూర్పు నియోజకవర్గం పరిశీలకుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు రమేష్ కుమార్ గురువారం విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

వెలగపూడికి పుష్పగుచ్ఛం ఇస్తున్న కలిసిన రాజాన రమేష్‌కుమార్

కల్తీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలి

ఐద్వా ఆధ్వర్యాన రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు

ప్రజాశక్తి-పరవాడ

మండల కేంద్రం పరవాడలో కల్తీ మద్యం తయారీదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ జంక్షన్‌లో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం మాట్లాడుతూ పరవాడలో కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కల్తీ మద్యం వలన అనేకమంది చనిపోతున్నారని తెలిపారు. బెల్ట్ షాపుల్లో అమ్మకాలు కల్తీ మద్యం అమ్ముతున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కల్తీ మద్యం తయారీదారులు వెనుక ఉన్న వారిని గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ స్టేషన్ దగ్గర ఉన్న మద్యం షాప్ వద్ద కొద్దిసేపు కల్తీ మద్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కల్తీ మద్యంపై సమగ్ర విచారణ చేయాలని తయారీదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు తుంపాల అన్నపూర్ణ, నాయకులు ఎం బంగారమ్మ, ఎస్ అలేఖ్య, నాగదేవి, సాయి వెంకటి, కే లక్ష్మి, ఆర్ రాజ్ కుమారి, పోలమ్మ, మంగ, వెంకటలక్ష్మి, రవణమ్మ పాల్గొన్నారు.

బ్లాక్‌చైన్ సాంకేతికత, డిజైన్ థింకింగ్‌పై సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దైట్ ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు జరుగుతున్న ఎఫ్‌డిపిలో భాగంగా గురువారం బ్లాక్‌చైన్ సాంకేతికత, డిజైన్ థింకింగ్‌పై సదస్సు నిర్వహించారు. జైపూర్ ఎన్ఐటి అసోసియేట్ ప్రొఫెసర్ మాలవ్య, డాక్టర్ రమేష్ బాబు బత్తుల మాట్లాడుతూ ఎఐకు ఉపయోగించే డేటా కచ్చితమైనదిగా ఉండాలన్నారు. బ్లాక్‌చెయిన్ మార్పులేని రికార్డ్ ద్వారా డేటాను చెడగొట్టకుండా భద్రంగా ఉంచుతుందని, ఫలితంగా ఎఐ శిక్షణ డేటా నాణ్యత మీద నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. సాధారణంగా ఎఐ పెద్ద సంస్థల ఆధీనంలో ఉంటుందని, బ్లాక్‌చెయిన్ ద్వారా డేటా, ఎఐ మోడళ్ల యాజమాన్యం డీసెంట్రలైజ్డ్ అవుతుందని, ఇది డెసిషన్ మేకింగ్‌లో పారదర్శకతను కలిగిస్తుందని, అసమానతను తగ్గిస్తుందని వివరించారు. దైట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ బ్లాక్‌చైన్ సాంకేతికతపై ఫోకస్ పెట్టడం విద్యార్థులు, అధ్యాపకుల ప్రొఫెషనల్ ప్రయాణానికి కొత్త మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్ఐటి వరంగల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వై.శ్రీనివాస్ రావు సామాజిక ప్రభావంలో డిజైన్ థింకింగ్‌పై ప్రసంగించారు. డిజైన్ థింకింగ్ వ్యూహాలు, ట్రేడ్‌మార్క్ సృష్టి, ఇండస్ట్రియల్ డిజైన్, వాస్తవ అన్వయాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, ఎఫ్‌డిపి కన్వీనర్ డాక్టర్ కె. సుజాత, ఫ్యాకల్టీ, విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

దేవరపల్లి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కెవి రమణ డిమాండ్ చేశారు గురువారం ఆయన కూరగాయల మార్కెట్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన, ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే మంచి పేరున్న ఈ మార్కెట్ ద్వారా వంకాయలు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అవుతాయని తెలిపారు. దేవరాపల్లి మండలంతో పాటు అటు వేపాడ, అనంతగిరి మండలాల నుండి రైతులు పండించిన కూరగాయలను ఈ మార్కెట్‌కు తీసుకుని వచ్చి అమ్ముకుంటారని చెప్పారు. దేవరాపల్లి గ్రామపంచాయతీకి ప్రతి ఏడాది ఆశీల రూపంలో లక్షల ఆదాయం వస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం, అధికారులు స్పందించి రైతులకు కనీస సౌకర్యాలు కల్పించకుంటే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని కెవి రమణ వెల్లడించారు.

జాతీయ రహదారి నిర్వహణలో నిర్లక్ష్యం

-వర్షం పడితే పెద్ద ఎత్తున నీరు నిల్వ
-ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

జిల్లాలో జాతీయ రహదారి నిర్వహణ లోపం స్పష్టం కనిపిస్తోంది. అనకాపల్లి మండలం కొప్పాక గ్రామం వద్ద జాతీయ రహదారిపై నిత్యం నీరు నిల్వ ఉండడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వేగంగా వచ్చే వాహనాలు నీటి నిల్వ ఉన్న ప్రాంతంలో ఒక్కసారికి వేగం తగ్గించేటప్పటికే వెనుక నుండి వచ్చే వాహనాలు ఢీకొంటున్న సందర్భాలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. చిన్న వర్షానికే రహదారిపై నీటి నిల్వలు ఏర్పడుతుండటంతో ఆ ప్రాంతం వాహనదారులకు అపాయకరంగా మారింది. అలాగే కశింకోట మండలంలోని కశింకోట - బయ్యవరం మధ్య కూడా ఇలాగే చిన్న వర్షానికే రోడ్డు మొత్తం నీటితో నిండిపోతుంది. దీని వల్ల ఈ ప్రాంతంలోనూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

జాతీయ రహదారి అంటే అధిక నాణ్యతతో నిర్మించాల్సిన అవసరం ఉంది. కాని కొప్పాక వద్ద నాణ్యత లోపంతో నిర్మాణం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వ ఖజానా నుంచి కోట్ల రూపాయలు ఖర్చు అయినప్పటికీ, నిర్వహణలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. వర్షపు నీరు వెళ్లే డ్రైనేజీ సదుపాయం లేకపోవడం, రహదారి ఉపరితలానికి సరైన చెక్కు సదుపాయం అందించకపోవడం కారణంగా ఈ సమస్య అధికమైంది. నీరు నిల్వ కావడంతో చీకటి సమయంలో ప్రమాదాలకు అవకాశం ఉంటుంది. పిల్లలు పాఠశాలలకు వెళ్లేటప్పుడు కూడా భయంగా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తున్నా సంబంధిత అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యను పట్టించుకోకపోవడం వల్లే సమస్య కొనసాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తీర్చడానికి సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని, రహదారికి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతున్నారు.

జాతీయ రహదారిపై నీరు నిలిచిపోయిన దృశ్యం

అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం మార్టూరు సర్వేనెంబర్ 1లో మధుకాన్ ప్రాజెక్ట్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, అవర్ల క్వారీ క్రషర్, నవోదయ క్వారీ క్రషర్ గత 22 ఏళ్ల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ వ్యాపారాలు చేస్తున్నారని తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వీటిపై తహశీల్దారుకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఓసి, ఇసి, పొల్యూషన్ సర్టిఫికేట్, ఎక్స్‌ప్లో జివ్ లైసెన్సు లేవని, ఊరికి కంపెనీకి కనీసం 3 కిలోమీటర్లు దూరం కూడా లేదని, పైగా ప్రభుత్వం డి-ఫారం భూమిలో ఈ క్రషర్లు నిర్మించారని పేర్కొన్నారు. మార్టూరు సర్వే నెంబర్1లో ఆయా కంపెనీలు భారీగా 2002 సంవత్సరం నుండి బోర్ బ్లాస్టింగ్లు చేయడం వలన మార్టూరు గ్రామ ప్రజల ఇల్లులు బీటలు వారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధుకాన్ క్వారీకి ప్రక్కనున్న మెట్టభూమి రైతులకు కనీస దూరం 50 మీటర్ల నుండి 100 మీటర్లలో ఉన్న కొబ్బరి, బొప్పాయి, అరటి, పనస, రామా ఫలం, జామచెట్లు, కాయగూరలు, పప్పుధాన్యాలు, పాడిగేదెలు, ఆవులు, మేకలు, ఎద్దులు, పోతులు, కోళ్ళ వాతావరణం కలుషితం ద్వారా నాశనం అవుతున్నాయని తెలిపారు. రైతులు కిడ్నీలు, లంగ్స్ కేన్సర్లు వచ్చి వాటితో చనిపోవడం జరుగుతుందన్నారు. కిలోమీటరు దూరంలో ఉన్న వరి పంటలు నాశనమవుతున్నాయన్నారు. 8 నెలల కిందట మార్టూరు సర్వేనెంబర్1లో మైనింగ్ ఎడి వచ్చి తనిఖీలు చేయగా మధుకాన్ కంపెనీకి రూ.40 కోట్లు, అవర్ల కంపెనీకి రూ.19 కోట్లు, నవోదయ కంపెనీకి రూ.8 కోట్లు పెనాల్టీ విధించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు క్వారీలకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అనుమతులు ఉంటేనే ఎన్‌ఓసిలు, ఇసిలు జారీ చేయాలని, లేదంటే తక్షణమే క్వారీలను, క్రషర్‌ను నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రికి పరికరాలు అందిస్తున్న ఆడారి రాజా తదితరులు

ఎన్‌టిఆర్ ఆసుపత్రికి వైద్య పరికరాల వితరణ

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు ఉపయోగకరంగా నిలిచే వైద్య పరికరాలను ఆడారి జగన్నాథరావు వితరణ చేశారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ డిడి నాయుడు ప్రోత్సాహంతో జగన్నాథరావు వీలు ఛైర్లు-3 బీపీ ఆపరేటర్స్ - 5, నెబులైజర్ 1, వైద్య పరికరాలు అందించారు. వారి కుమారుడు ఆడారి రాజా చేతుల మీదుగా డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్స్ ఆళ్ల రామచంద్ర, తాడి కుమారి, గొర్ల శేఖర్, తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జివిఎంసి 81వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరమేశ్వరి పార్క్ జంక్షన్, పీలా వెంకటరెడ్డి నాయుడు వీధి, పోలమరశెట్టి వారి వీధి, ఉమెన్స్ కాలేజీ వీధిలలో ప్రజల వద్దకు వెళ్ళి ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో చదరం శివ అప్పారావు, కోట్ని రామకృష్ణ, పెంటకోట శివ తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంట, ములకలాపల్లి గ్రామాల్లో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడునాయుడు, పోతల పాత్రునాయుడు కిటిమిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

పరవాడ : జివిఎంసి 79వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దామురోతు అర్జున్, ఎర్ర కోటేశ్వరావు, దాసరి రామారావు,పివిఆర్ మూర్తి పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో గండి వంశీదీప్, గండి దేముడు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కోటన అప్పారావు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీలో గురువారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీల గోవిందా సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్రి వెంకట సన్యాసి నాయుడు(బాబీ), ఆడారి గోవింద రావు, రాపేటి రామ్ కుమార్, కొణతాల రమణ బాబు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి 18వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంవిపి.కాలనీ సెక్టార్ - 9లో తలపెట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడితో పాటు విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, నాయకులు పోలారావు, రవి కుమార్ పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రజలు చెప్పిన సమస్యలను విన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, పాడైన రహదారుల గురించి ఎమ్మెల్యేలు వివరించారు. అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని గంటా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మరుపిళ్ల సాయిజ్ఞానేశ్వర్, ఎం.శ్రీనివాసరావు, ఉప్పాడ అప్పారావు పాల్గొన్నారు.

ఆరిలోవ : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన పథకాలపై తూర్పు నియోజకవర్గం పరిధి ఆరిలోవలోని పలు వార్డుల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యాన 12వ వార్డు పరిధి గణబాబు నగర్‌లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వచ్చినవీ, రానివీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలారావు, పాల్గొన్నారు. 11వ వార్డు పరిధి గాంధీనగర్‌లో వార్డు టిడిపి అధ్యక్షుడు, ఇన్‌ఛార్జి ముగడ రాజారావు, రాగతి అచ్యుతరావు ఆధ్వర్యాన కరపత్రాలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పేపర్ నాయుడు, మూది అప్పారావు, ఎం.కృష్ణంరాజు పాల్గొన్నారు. 10వ వార్డు పరిధి వివేకానందనగర్, ఎస్ఐజి నగర్, ఇందిరానగర్, సుందర్‌నగర్‌లో గాడు అప్పలనాయుడు, మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యాన కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీలో కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత్రకండ ధర్మారావు, మజ్జి రమణి, యల్లమిల్లి సురేష్ పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 91వ వార్డు పరిధి లక్ష్మీనగర్, గోపాలపట్నంలో టిడిపి యువనేత మౌర్య సింహా ఆధ్వర్యాన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

పిఎంజెజెబివై చెక్కును అందిస్తున్న బ్యాంకు అధికారులు

బ్యాంకింగ్, సామాజిక భద్రత పథకాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : బ్యాంకింగ్, సామాజిక భద్రత పథకాలపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఏపీ గ్రామీణ వికాస బ్యాంకు కె.కోటపాడు బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని ఆర్లి గ్రామానికి చెందిన ఇండిగబిల్లి అప్పారావు కుటుంబానికి రూ.2 లక్షల పిఎంజెజెబివై చెక్కును గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డిజిటల్ బ్యాంకింగ్ పట్ల అవగాహన పెంచుకోవాలని, ఆన్లైన్ బ్యాంకింగ్, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్‌మెన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ తరుణ్, ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్లు ఎన్ గణేష్, కే అప్పారావు పాల్గొన్నారు.

మంచినీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి-పరవాడ : గ్రేటర్ విశాఖ 79వ వార్డు పరిధి గొల్లపేటలో తాగునీటి బోరును గురువారం ఆ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డులో తాగునీటి సమస్య లేకుండా చేయడమే నా ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, గొల్లపేట గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సాయం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట రాజీవ్ గాంధీ ఆర్‌జిఎస్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వపు విద్యార్థి పి.వినోద్ కుమార్‌కు కృత్రిమ కాలు ఏర్పాటుకు లక్షా 8వేల రూపాయలు కళాశాల ప్రిన్సిపాల్ ఉమా శంకర్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. విద్యార్థుల నుండి రూ.72వేలు సమీకరించగా, సిబ్బంది రూ.11వేలు తమవంతుగా సహాయం ఇవ్వగా, కళాశాల ప్రిన్సిపాల్ బి.ఉమా శంకర్ రూ.25 వేలు కలిసి మొత్తం లక్ష 8 వేలు రూపాయిలను విద్యార్థికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. పి.వినోద్ కుమార్ కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పాస్ పోర్టు మిస్సింగ్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు పెదనాయుడుపాలెం గ్రామానికి చెందిన పోతల అప్పలనాయుడు కుమారుడు పోతల కుమారస్వామి తన పాస్ పోర్టు, ఆధార్ కార్డు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుమారస్వామి ఈనెల 29న పెందుర్తి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా తన బ్యాగులో ఉన్న పాస్ పోర్టు, ఆధార్ కార్డు, కంపెనీ ఐడి కార్డు, రూ.1200 పోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిడిగా శ్రీరామ్మూర్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : రెవిన్యూ శాఖ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీరామ్మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇతనికి రెవిన్యూ సిబ్బంది స్వాగతం పలికారు. శ్రీరామ్మూర్తి అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం నుండి బదిలీపై బుచ్చయ్యపేట వచ్చారు. బుచ్చయ్యపేటలో డిటిగా పనిచేసిన మురళీధర్ మునగపాక డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.

డిటి శ్రీరామ్మూర్తిని అభినందిస్తున్న కార్యాలయ సిబ్బంది

అభివృద్ధి దిశగా అల్లూరి స్మారక పార్కు

- స్పీకర్ అయ్యన్న చొరవతో ముమ్మరంగా పనులు
- చెరో రూ.పది లక్షలు కేటాయించిన విజయనగరం, నెల్లూరు ఎంపిలు

ప్రజాశక్తి-గొలుగొండ : బ్రిటీషు దొరల పాలనను వ్యతిరేకించి, దేశస్వాతంత్ర్యం కోసం మన్యం విప్లవాన్ని నడిపించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఈ నెల 4న గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. కూటమి ప్రభుత్వ హయాంలో స్పీకర్ అయ్యన్న చొరవతో ప్రస్తుతం అల్లూరి పార్కు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. అల్లూరి జయంతి సందర్భంగా పత్యేక కథనం..

అల్లూరి అసలు పేరు శ్రీరామరాజు అయితే పోలీసుల ఫిర్యాదులలో ఆంగ్లేయుల చేతిరాత కారణంగా శ్రీరామరాజు బదులుగా సీతారామరాజుగా మార్పు చెందింది. విశాఖజిల్లా పద్మనాభ మండలంలో 1897 జూలై 4న జన్మించిన అల్లూరి, తూర్పుగోదావరి జిల్లాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన విశాఖజిల్లా కృష్ణదేవిపేట ప్రాంతానికి వచ్చారు. అక్కడ గిరిజనులను బానిసలుగా చూస్తూ మోసం చేస్తున్న ఆంగ్లేయుల అకృత్యాలను సహించలేక మన్యం విప్లవాన్ని ప్రారంభించాడు. 1922లో ప్రారంభమైన అల్లూరి విప్లవం 1924 మే 7న ఆయనను బంధించి ఆంగ్లేయులు కాల్చి చంపడంతో ముగిసింది. మన్యం విప్లవం నడిచిన రెండేళ్ల కాలంలో అల్లూరి పేరంటే తెల్లదొరలు గుండెలో రైళ్ళు పరిగెత్తేవి. విప్లవ సమయంలో ఆయన వరుసగా 1922 ఆగస్టు 22న చింతపల్లి, 23న కృష్ణదేవిపేట 26న రాజవొమ్మంగి, 27న అన్నవరం, అడ్డతీగల, రంపచోడవరం పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుదాలను స్వాధీనం చేసుకున్నాడు. దీంతో బెంబేలెత్తిన తెల్లదొరలు అల్లూరిని పట్టుకోవడానికి ఎన్నో పథకాలు వేసి విఫలమై చివరకు 1924 మే 7న మంప సమీపంలో స్నానం చేస్తుండగా దొంగచాటుగా పట్టుకున్నారు. అక్కడ నుంచి రాజేంద్రపాలెం తీసుకువచ్చి మేజర్ గుడాల్ తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం గిరిజనులు గుర్తించడానికి కృష్ణదేవిపేటకు అల్లూరి మృతదేహాన్ని తీసుకువచ్చి సమాధి చేశారు.

పార్కులోని అల్లూరి విగ్రహం

పార్కులో పునర్నిర్మించిన పగోడా

మన్యం విప్లవం సారథ్యం వహించి చారిత్రకంగా పేరు తెచ్చిన విప్లవ వీరుడు అల్లూరి నడయాడిన ఈ ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని పాలకులు అధికారులు ప్రకటనలకే పరిమిత మవుతున్నారు. 2003లో అప్పటి టిడిపి ప్రభుత్వం పర్యాటకశాఖను ఒప్పించడంతో అల్లూరి నడయాడిన ప్రాంతాలను దేశం మొత్తానికి తెలిసేలా అభివృద్ధి చేస్తామని రూ.3.60 కోట్లతో కొన్ని ప్రతిపాదనలు చేసి మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఆ సొమ్ముతో అల్లూరి సమాదులున్న పార్కులో పర్యాటకులు విశ్రాంతి కోసం కాటేజీల ఏర్పాటు, సమాధులు ఆధునీకరణ, సమాధుల వద్ద నిత్యం వెలిగేలా అఖండ జ్యోతి ఏర్పాటు, పార్కులో అల్లూరి భారీ విగ్రహం, అల్లూరి చరిత్ర తెలిసేలా చిత్రపటాలుతో మ్యూజియం ఏర్పాటు, గ్రంథాలయం, అల్లూరి స్నానం చేసి పూజలు నిర్వహించే గాదిగుమ్మి జలపాతం కాటేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా 23 లక్షల రూపాయులతో అల్లూరి, మా ఆదునీకరించి, వాటి చుట్టూ ఆకర్షించే పూలమొక్కలు, పలు రకాలచెటును పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు. పార్కులో టైల్స్ అమర్చారు.

అప్పట్లో ప్రభుత్వం మారిపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పర్యాటకశాఖ అభివృద్ధి చేసామన్నారే తప్ప, పనులు మాత్రం జరగలేదు. 2013లో అప్పటి గిరిజన శాఖా మంత్రి బాలరాజు భద్రాచలం నుండి మంప, కృష్ణదేవిపేట, అరకు వరకు పర్యాటక కారిడారుగా అభివృద్ధి చేస్తామన్నా, అది కూడా కార్య రూపం దాల్చలేదు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.90 లక్షల రూపాయులతో పార్కులో పర్యాటకులు సేద తీరేందుకు ఆకర్షణీయమైన పాకలు ఏర్పాటు, విశ్రాంతి తీసుకునే సిమ్మెంటు బల్లలు. మినీ థియేటర్ ఏర్పాటు చేశ్వారు. అందులో ప్రాజెక్టరు ఏర్పాటు, అలాగే గాదిగుమ్మి జలపాతం వద్ద పర్యాటకులు సేదతీరేందుకు షెడ్ల ఏర్పాటు జరిగింది.

గత వైసీపీ ప్రభుత్వం అల్లూరి పార్కులో సంరక్షకులుగా పనిచేస్తున్న ముగ్గురికి కాంట్రాక్టు ఉద్యోగులను పర్యాటకశాఖవారు గుర్తించి వారికి వేతనాలును మంజూరు చేశారు. 2019లో అప్పటి పర్యాటకమంత్రి అవంతి శ్రీనివాసరావు పార్క్ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి వెళ్లిపోయారు. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్కు అభివృద్ధిపై ప్రత్యేక దదృష్టిసారించారు. ప్రభుత్వం అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహించడాన్ని నిర్ణయించింది. ఇందులో భాగంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లూరు ఎంపిలు చెరో రూ.10లక్షల చొప్పున రూ.20లక్షలు మంజూరు చేయడం జరిగింది. వాటితో పార్కు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ.కోటి వరకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ రూ.20లక్షల నిధులతో పార్కు అభివృద్ధి, ఆధునీకరమైన లైట్లు, మ్యూజియం ఆధునీకరణ, సమాధుల ఆధునీకరణ, పెయింటింగ్ వంటి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం అల్లూరి పార్కు అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుంది. అలాగే టూరిజం హబ్‌లో భాగంగా రాజమండ్రి నుంచి అరకు వరకు హైవే వేయడంతో అల్లూరి పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగింది.

బైక్ మెకానిక్స్ సంక్షేమానికి భరోసా

స్పీకర్ అయ్యన్నకు వినతిపత్రం ఇస్తున్న బైక్ మెకానిక్స్

ప్రజాశక్తి- నర్సీపట్నం : జాతీయ బైక్ వర్కర్స్ దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడును నర్సీపట్నం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ బైక్ వర్కర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ భరోసా కల్పిస్తామన్నారు. పట్టణంలో బైక్‌వర్కర్స్ యూనియన్‌కు కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంతోపాటు భవనం నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నర్సీపట్నం పరిధిలో 153 మంది వరసిద్ధి వినాయక అసోసియేషన్ బైక్ మెకానిక్ వర్కర్లుకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా కల్పించడంతోపాటు 55 సంవత్సరాలు దాటిన అందరికీ సామాజిక భద్రత పింఛను మంజూరు చేయాలని యూనియన్ సభ్యులు కోరారు, అదేవిధంగా వ్యక్తిగత రుణాలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విన్నవించారు. దీనిపై స్పీకర్ అయ్యన్న సానుకూలంగా స్పందించారన్నారు., బైక్ వర్కర్స్ యూనియన్‌కు స్థలం కేటాయింపు, భవన నిర్మాణానికి పూర్తి భరోసానిచ్చిన అయ్యన్నకు యూనియన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. , కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ యాక రామకృష్ణ, సెక్రటరీ సమ్మింగ సూరిబాబు, ధర్మారావు పలువురు బైక్ మెకానిక్ లు పాల్గొన్నారు.

నక్కపల్లి : నక్కపల్లిలో టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మోటర్ మెకానిక్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలో ర్యాలీ చేపట్టి, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్ లకు కార్మికశాఖ ద్వారా గుర్తింపు కార్డు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు పొందిన కార్మికునికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,ప్రస్తుతం టూ వీలర్స్ మెకానిక్ వృత్తిలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, నూతన టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని, మెకానిక్‌ల ఉపాధికి ష్యూరిటీ లేకుండా రూ.3 లక్షల వరకు రుణాలు మంజూరు, 55ఏళ్ల నిండిన మెకానిక్ లకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రతినెలా రూ. 5 వేల పెన్షన్ అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మెకానిక్‌లు బొడ్డా ప్రసాద్, కురందాసు అప్పలరాజు, సురేష్, వరహాలు, శ్రీను, చిన్న, మదీనా, గంగబాబు పాల్గొన్నారు.

నక్కపల్లిలో ర్యాలీ చేస్తున్న మోటార్ మెకానిక్‌లు

అల్లూరి జయంతి ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గొలుగొండ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఈ నెల 4న గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో జరగనున్నాయి. గురువారం అల్లూరి పార్కులో జరిగే అల్లూరి జయంతి ఏర్పాట్లను నర్సీపట్నం డిఎస్‌పి పి.శ్రీనివాసరావు పరిశీలించారు. స్టేజీ, పార్కు పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా తనిఖీ చేయించారు. బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక సూచనలు చేశారు. డిఎస్‌పి వెంట నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు, మాజీ జెడ్‌పిటిసి చిటికెల తారకవేణుగోపాల్ ఉన్నారు.

తెలుగు మహిళా అధ్యక్షుల నియామకం



అభినందనలు తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షులతో పాటు, నక్కపల్లి, ఎస్ రాయవరం, కోటవురట్ల మండలాల తెలుగు మహిళా అధ్యక్షులను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నియమించారు. పాయకరావుపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలిగా మల్లపురెడ్డి రామాకుమారి, యస్.రాయవరం మండల మహిళా అధ్యక్షురాలుగా కొమ్మిరెడ్డి నాగలక్ష్మి, నక్కపల్లి మండల మహిళా అధ్యక్షురాలుగా షేక్ మున్నిషా బేగం, కోటవురట్ల మండల మహిళా అధ్యక్షురాలుగా పైలా రామలక్ష్మి లను నియమించారు. ఈ మేరకు గురువారం నక్కపల్లిలో హోం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు సమక్షంలో ఎంపికైన మహిళా అధ్యక్షులకు అభినందనలు తెలియజేసి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాయకరావుపేట మార్కెట్ కమీటి చైర్మన్ దేవరపు సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలంకంటి అబద్ధం ,పాయకరావుపేట మండల అధ్యక్షులు చించలపు పద్దు, నక్కపల్లి మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పాయకరావుపేట టౌన్ అధ్యక్షులు వరహాలు, మాజీ జెడ్ పి టి సి కురందాసు నూకరాజు, బొంది కాశీవిశ్వనాధం, ,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంపద సృష్టిపై దృష్టి పెట్టండి

సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ సీతారామరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి : సంపద కేంద్రం నిర్వహణ పక్కాగా చేపట్టాలని ఎంపిడిఓ సీతారామరాజు అన్నారు. గురువారం మండలంలో ఉద్దండపురంలో పర్యటించారు. సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించి, పలు సూచనలు చేశారు. తడి పొడి చెత్తను ప్రతిరోజు ఇంటింటా సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించి, సంపదను సృష్టించుకోవాలన్నారు. వేంపాడులో శానిటేషన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి ఎం శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.40 లక్షల జెడ్‌పి నిధులు మంజూరు

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ సుభద్ర

ప్రజాశక్తి -కోటవురట్ల : కోటవురట్ల మండలంలో పలు అభివృద్ధి పనులకు రూ. 40 లక్షలు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసామని జెడ్‌పి చైర్ పర్సన్ సుభద్ర అన్నారు, గురువారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యురాలికి రూ.20 లక్షలు నిధులివ్వగా, కోటవురట్లకు అదనంగా మరో రూ. 20 లక్షలు మంజూరు చేశామన్నారు, 15వ ఆర్థిక సంఘం పడుతున్నాయని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలు తలెత్తుకుంటా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, దత్తుడు రాజు, ఎంపిడిఒ చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి రఘురాం పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం

మొక్కలు నాటుతున్న కెనరా బ్యాంకు సిబ్బంది

ప్రజాశక్తి - చీడికాడ : కెనరా బ్యాంకు స్థాపించి 120ఏళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని జెబి.పురం కెనరా బ్యాంకు బ్రాంచ్ సౌజన్యంతో గ్రామంలో 150 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో తమ వంతు సామాజిక బాధ్యతగా బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటినట్లు బ్రాంచ్ మేనేజర్ కూర్మారావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ స్కూల్, గ్రామ సచివాలయ ఆవరణతోపాటు రోడ్లుకిరువైపులా గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెబి. పురం, తునివలస గ్రామ సర్పంచులు గొల్లవిల్లి చిన్నమ్మలు రాజుబాబు, హైమ శ్రీను, వైస్ ఎంపిపి ధర్మిశెట్టి స్వాతి కొండబాబు, ప్రధానోపాధ్యాయుడు దేముడుబాబు, స్కూల్ కమిఈ చైర్మన్ మిస్కా అప్పారావు, అచ్చిబాబు నాగేశ్వరావు, మాజీ ఎంపిటిసి అప్పలనాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ : గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామంలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ముందుగా బీజామృతం తయారీ విధానం గురించి మాస్టర్ ట్రైనర్ కె.వరలక్ష్మి శిక్షణ ఇచ్చారు. బీజామృతంతో వరి విత్తనాలు శుద్ధి చేసుకోవడం వలన తెగుళ్లు రాకుండా కాపాడుకోవచ్చునని వివరించారు. అంతేకాకుండా మొలకశాతం, నారు ఏపుగా పెరుగుతుందన్నారు. అనంతరం నీమాస్త్రము కాషాయం తయారీపై అవగాహన కల్పించి, మహిళా సంఘాల సభ్యులతో చేయించారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పి కె.పార్వతి, నాగమణి, భవానీ, ఎస్‌హెచ్‌జి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న ట్రైనర్ వరలక్ష్మి

జాతీయ సమ్మె జయప్రదానికి విస్తృత ప్రచారం

కార్మికులను కట్టుబానిసలు మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన గురువారం పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

అచ్యుతాపురం : సమ్మెను జయప్రదం చేయాలని అచ్చుతాపురం జంక్షన్‌లో ఆటో, లారీ, బస్సు డ్రైవర్లతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు మోడీ ప్రభుత్వం డీజిల్, ఇన్సూరెన్స్, చలనా ఛార్జీలు భారీగా పెంచిందని, న్యాయ సన్నిహిత చట్టంలో సెక్షన్ 16 1, 2 ద్వారా డ్రైవర్లను బలిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలు వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె.సోమునాయుడు, ఆటో యూనియన్ నాయకులు కర్రి నాయుడు, ఆనందు, గోవిందరావు పాల్గొన్నారు.

పరవాడ : దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె కరపత్రాన్ని బుధవారం పరవాడలో సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ

అచ్యుతాపురంలో ప్రచారం చేస్తున్న సిఐటియు నేత రాము

మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేసిందని తెలిపారు. సిఐటియు నాయకులు పైల అప్పారావు, గేదెల అప్పారావు, కే నాయుడు, బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్లను కనకమహాలక్ష్మి రిక్షా స్టాండ్ వద్ద సిఐటియు ఎలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ, జిల్లా కమిటీ సభ్యులు చందక రామకృష్ణ, రిక్షా కార్మికులు విడుదల చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకునన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానం అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.

కె.కోటపాడు : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కార్యాలయంలో గురువారం కార్మికులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిస్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఇ.నాయుడు బాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ యర్రా దేవుడు, ఐకెపి యానిమేటర్లు, పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, చిన్నమ్మలు, గంగు నాయుడు, సత్యవతి, భవాని, ముత్యాలనాయుడు, దేవుడమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : ఈ నెల 9వ తేదీన జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన యూనియన్ కార్యాలయంలో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

గాజువాకలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ఈ కార్యక్రమంలో జోన్ అధ్యక్షులు డి.రమణ, కార్యదర్శి ఎ.లోకేష్, గొలగాని అప్పారావు, బంగారునాయుడు, కుమార్ పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం కోసం 5న బైక్ ర్యాలీ

విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 9న జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉదయం 9.30 గంటలకు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ నగరంలో బైక్ ర్యాలీ జరుగనుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 7న పారిశ్రామిక ప్రాంతంలోనూ ఈ బైక్ ర్యాలీలు జరుగుతాయన్నారు.

కె.కోటపాడులో సమ్మె పోస్టర్ల ఆవిష్కరణలో కార్మికులు

పరిహారం చెల్లించకుండా చెట్లు తొలిగించొద్దు

ప్రజాశక్తి నక్కపల్లి :మండలంలో రాజయ్యపేటలో వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు ఎపిఐఐసి సేకరించిన సాగు, దేవుని మాన్యం భూములకు, చెట్లకు పరిహారం చెల్లించాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. గురువారం నక్కపల్లిలో తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ను కలిసి సమస్యను విన్నవించారు. రాజయ్యపేటలో సర్వే నెంబర్ 293 లో 4.95 ఎకరాలు, నూకాలమ్మ మాన్యానికి చెందిన సర్వే నెంబర్ 296/1లో 4.16 ఎకరాలు భూమిని పరిశ్రమలు ఏర్పాటు కోసం సేకరించారన్నారు. . అయితే ఈ భూములకు ఎటువంటి పరిహారం చెల్లించకుండా పనులు చేపడుతున్నారన్నారు., సంబంధిత భూములకు, అందులో ఉన్న చెట్లకు పరిహారం చెల్లించే వరకు చెట్లు తొలగించవద్దని కోరారు. సమస్యను హోంశాఖ మంత్రి, అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
దీనిపై టిడిపి నేతల వెంకటేష్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, ఎంపిటిసి పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి

టిడిపి నేత వెంకటేష్‌కు సమస్య విన్నవిస్తున్న మత్స్యకారులు

గంగరాజు, మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు, మైలపల్లి మహేష్,గ్రామ పుజార్లు దేముడు, తాతీలు, మడదా రాంబాబు, కాశీ పాల్గొన్నారు.

అల్లూరి జయంతిని విజయవంతం చేయాలి

• అధికారులతో సమీక్షలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అధికారులతో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న

ఛచీశీఅవ౧ ప్రజాశక్తి నర్సీపట్నం : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని విజయవంతం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు, గురువారం తమ స్వగృహంలో అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నర్సీపట్నంలో క్షత్రియ సేవాసమితి ఏర్పాటు చేసిన అల్లూరి కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన అనంతరం, కృష్ణదేవి పేట అల్లూరి సీతారామరాజు స్మారక పార్కులో జయంతి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అల్లూరి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా అధికారికంగా నిర్వహించాలని సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విజయనగరం ఎంపీ కె అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పి తుహిన్ సిన్హా ఇతర నేతలు, అధికారులు వేడుకల్లో పాల్గొంటా రన్నారు. ఏర్పాట్లపై నర్సీపట్నం ఆర్‌డిఒ వివి.రమణ, తహాశీల్దార్లు ఇత, అధికారులకు సూచనలు చేశారు. హాజరు అవుతారని తెలిపారు, హ, హాజరవుతారని తెలిపారు కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ పలు మండలాల తహాశీల్దార్లు పాల్గొన్నారు.

నేడు కాంస్య విగ్రహావిష్కరణ

నర్సీపట్నం : మన్యం ముఖద్వారమైన నర్సీపట్నం నడిబొడ్డున క్షత్రియ సేవా సమితి ఏర్పాటుచేసిన 10 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని శుక్రవారం అల్లూరి జయంతి సందర్భంగా ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు విగ్రహా ఆవిష్కరణ పనులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం పరిశీలించారు.. అనంతరం విగ్రహావిష్కరణపై క్షత్రియ సేవా సమితి సభ్యులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నర్సీపట్నంలో రూ.25లక్షలతో అల్లూరి కాంస్యవిగ్రహం, అక్కడ పార్కు సుందరీకరణ పనులకు వెచ్చించామన్నారు. అల్లూరి విగ్రహం ఏర్పాటుతో ఆ ప్రాంతమంతా ఆహ్లాదంగా మారిందని. ఈ అవకాశాన్ని తమకు దక్కడం గర్వకారణమని క్షత్రియ సేవా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కృష్ణ ప్యాలెస్ బంగారం, డివిఎస్ సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.